# పొదుపు

'ఈరోజు చేయగలిగినపని రేపటి కెన్నడూ వాయిదా వెయ్యొద్దు' అనే సూక్తిని అక్షరాలా ఆచరించే వాళ్లలో నేనొకణ్ణి. అందుకే ఆలస్యం చేయక నా పథకాన్ని శ్రీమతికి నచ్చచెప్పాలనే సంకల్పంతో ఆఫీసునుండి తిన్నగా యిల్లు చేరుకున్నాను. నా బూట్లచప్పుడు విని బుజ్జి 'నాన్నగారొచ్చారో' అని గంతు లేస్తున్నాడు.

"బుజ్జీ, అమ్మనిలా పిలవరా. తొందరని చెప్పు" అన్నాను.

"ఏమిటో అంత తొందర" అంది రాజ్యం వంటింట్లోనుంచే.

"మాట. నీతో అత్యవసరంగా ఒక విషయం చర్చించాలి" అన్నాను సీరియస్ గా.

"ఇప్పుడు రావడానికి వీల్లేదండీ. బుజ్జికి అన్నం తినిపిస్తున్నాను" అంది రాజ్యం.

"ఇక్కడ తినిపించొచ్చులే. ఇలారా. తొందరగా," అన్నాను.

"అలా కాదుట. వాడికి టేబుల్ మీదే తినిపించాలిట."

"ఏమిటీ వెధవాయ్ కి రెండేళ్లు నిండినయ్యో లేదో అప్పుడే ఈ పటాటోపాలా. సరే తొందరగా తెముల్చుకుని బయటపడు" అని వాలుకుర్చీలో వాలిపోయాను. నా పథకాన్ని నెమరువేసుకుంటూ వుండగా రాజ్యం వయ్యారంగా వచ్చి ప్రక్కన నిలబడింది. వెనకే బుజ్జిగాడు, జిడ్డుమూతీ వాడూను. సరాసరి నా వద్దకొచ్చి వాడి మూతితో నా ప్యాంటు ఖరాబు చేశాడు. విఘ్నేశ్వరుడి పెండ్లికి అన్నీ విఘ్నాలే. నేనేమో ఈ రోజునుంచీ చాల పొదుపు చేయాలనీ, ఆ పొదుపు వుద్యమాన్ని వివరించి రాజ్యానికి చెప్పాలని హుటాహుటిని వస్తే వీడు కాస్తా నా ప్యాంటు ఖరాబుచేసి అణాకర దండుగ చేశాడు.

"ఏమిటిస్వామీ, అంత అత్యవసర విషయం," అంది రాజ్యం ఎగతాళిగా ఒత్తి పలుకుతూ.

"చెబుతా కూర్చోమరి. ఒరేయ్, బుజ్జీ! నువ్వు చాల మంచివాడివి గాని ఆ బంతి పుచ్చుకుని ఆడుకో పో...పోమ్మా" అని వాణ్ణి పంపించి వేశాను.

"చూడు రాజ్యం, ఇప్పుడు మనం ఎంతమందిమి?" అన్నాను.

"అంటే?"

"అహా. మనింట్లో ఎంతమంది మెంబర్లూ అని" అన్నాను.

"ముగ్గురం," అంది రాజ్యం.

"అంతేగదా! ఇంకో మెంబరు సభ్యత్వం కోసం దరఖాస్తు పెట్టాడుగదా. అంటే నలుగురం కాబోతున్నా మన్నమాట," అన్నాను. రాజ్యం ముఖం వికసించింది.

"మరి వీళ్లకు చదువూ సంధ్యా చూడాలా?" అన్నాను.

"మరి చూడొద్దూ?"

"పెళ్లి పేరంటాలూ చెయ్యాలంటావా"

"తప్పుతుందా మరి" అంది రాజ్యం.

"మరి వీటన్నిటికీ డబ్బు నిలవ చెయ్యాలంటావా?"

"ఎవరొద్దంటారు?"

"అందుకే నా కోపమంట. నేనేమో గుండెలు పగిలేట్టు ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే నీవేమో, అవునూ, కాదూ అని రెండు ముక్కల్లో తేల్చేస్తున్నావ్" అన్నాను సీరియస్ గా.

"అయ్యోరామ! నన్ను మాట్లాడనిస్తేగదండీ? చెప్పండి?" అంది రాజ్యం సన్నగా నవ్వుతూ.

"అలా దారికిరా చెబుతాను. ఏదీ ఈ కాగితం కొంచెం చదువు. వింటాను."

"పొదుపు చేయండి. అబ్బాయికి చదువు చెప్పించడానికీ, పెళ్ళికి లేదా జీవితంలో ఒక దారి చూసుకోవడానికీ, పని చాలించుకున్నాక సుఖంగా జీవించడానికి, ఒక యిల్లు కట్టుకోడానికీ, ఇలా ఏదో ఒక అవసరానికి గాను పొదుపు చేయండి" ఒక పత్రికలో పొదుపుగురించి ప్రభుత్వం ప్రకటించిన కరపత్రాన్ని చదివింది. "అర్థమయిందా? ప్రభుత్వం ఒక పొదుపు వుద్యమాన్ని ప్రారంభించింది. ఈ విషయం గురించి ప్రచారం కోసం మా ఆఫీసులో ఒక సమావేశం జరిగింది. దాన్లో నన్ను ప్రసంగించమన్నారు. తప్పుతుందా మరి. ఇలా ప్రసంగించాను."

"కొంపదీసి నా దగ్గర ఆ వుపన్యాసం ఇవ్వరుగదా" అంది రాజ్యం.

"ఫరవాలేదు. విను.

"స్నేహితులారా! ఈ రోజుల్లో దుబారా చెయ్యని మానవుడు లేడంటే అతిశయోక్తి గాదు. ప్రతిరోజూ మనం తెలిసికొంతా, తెలీకకొంతా డబ్బు వృధా చేస్తున్నాము. నాగరికత పేరుతో మానవుడు ప్రతివిలాస వస్తువుని, అత్యవసరమైన వస్తువుక్రింద పరిగణించి వాటికి వృధాగా డబ్బును తగలేస్తున్నాడు. చిన్నవుదాహరణే తీసుకోండి. ఒక్క అణాతో పండుపొడికొంటే ఇంటిల్లిపాది నెలంతా గడుపుకోవచ్చు. కాని మనం నెలకి రూపాయన్నా తగలేసి టూత్ పేస్టు కొంటున్నాము. ఇలాటివే రోజుకి ఎన్నో చేస్తున్నాం. మనలో చాలమంది—నేను కాదనుకోండి—రోజుకు రెండు కిళ్ళీలన్నా నములుతరు. అంటే రోజుకు రెండణాలు. దీన్ని పాతిక సంవత్సరాలకు లెక్కగట్టండి. ఇంచుమించు పన్నెండు వందల రూపాయలు కేవలం కిళ్ళీలకు తగలేస్తున్నామన్నమాట. ఈ డబ్బే అంటే ఇలా వృధాచేసే అనేక రకాల డబ్బే నిలవచేసుకుంటే మనకు వృద్ధాప్యంలో గాని, లేదా మరో కష్టసమయంలో గాని ఆదుకుంటుంది. కాబట్టి మనమంతా ఈ రోజునుండీ పొదుపుగా గడపాలనీ దుబారా ఏ మాత్రం చేయగూడదనీ, కోరుతూ, ఈ విషయంలో స్నేహితులంతా నాతో ఏకీభవిస్తారనీ, ఆశిస్తూ విరమిస్తాను".

"ఎలావుంది?" అన్నాను వుత్సాహంగా.

"నా మొహంలాగుంది" అంది రాజ్యం ఒపీనని. నా వుత్సాహం నీరుగారిపోయింది. అయినా యిలాంటి విషయాల్లో పట్టువిడవకుండాలిమరి.

"అవునే! నువ్వుమాత్రం ఆడదానివి కాదూ? ఎక్కడికిపోతుంది బుద్ధి. సింక్లేర్ లెవిస్ తనకు నోబుల్ బహుమతి వచ్చిన సంగతి పేపర్లో చూసి, పెళ్లానికి చెప్పడానికి, పరుగెత్తుకెళ్ళి పెళ్లాంతో 'ఏమేవ్—నాకు నోబుల్ బహుమతి వచ్చిందే. నోబుల్ బహుమతి...' అన్నాట్ట రొప్పుకుంటూ. పెళ్లాం విసుక్కుంటూ 'అయ్యో! అదేవిటండీ, అది గొప్పవాళ్లకుగాని రాదంటారే? మీకెలావచ్చింది అందిట అలావుంది నీవరస. అక్కడేమో నా వుపన్యాసంవిని వాళ్లంతా ఆఫీసెగిరిపోయేట్టు తప్పట్లుకొడితే నీవేమో "నీ మొహం లాగుందంటావ్," అన్నాను ఉక్రోషంగా. రాజ్యం విరగబడి నవ్వింది. ఇహ ఈ నవ్వుధోరణి మార్చి కార్యరంగంలో దూకాలనే వుద్దేశ్యంతో "నవ్వులాట సరేగాని ఈ విషయం తేల్చుకోందే ఈరోజు నిద్రపోను," అన్నాను. నా బాధ

## ఉలుకు పలుకు

"మహాత్ముడి పుట్టిన రోజు అంతా చేసుకుంటారు. మరి నా పుట్టిన రోజెవరూ చేసుకోకపోవటానికి కారణం?" మేష్టారు క్లాసులో పాఠం చెబుతూ అడిగారు.

వెంటనే ఒక కుర్రాడు లేచి, "మీ మాదిరిగా ఆయన ఎవరికీ మొట్టికాయలు, తొడపాశాలు పెట్టలేదు సార్. కనీసం ఒక అబద్ధమైనా చెప్పలేదు," అని ధీమాగా అన్నాడు.

అర్థం చేసుకున్నట్లుంది, బుద్ధిగా కూర్చుంది రాజ్యం. ఉపక్రమించాను.

"మనకు నెలకెంతౌతోంది?"

"రెండువందల అరవైఅయిదు, టి. వి. మగో డెబ్భై ఎనభైలోపు." అందిరాజ్యం

"మొత్తం ఎంతలేసినా మూడు వందల పాతికందాం. అయితే మనింట ఎంత ఖర్చు చేసినా నూటయాభై దాటదని నీవెఅంటావు గదా. మిగతాదంత లెక్క చెప్పు" అన్నాను. తె రాజవ్వలా లేచింది రాజ్యం.

"అదేమిటండీ నేను మింగేస్తున్నట్లు మాట్లాడతారు! అవ్వ! కాబట్టి వినండి. డెబ్భైరూపాయలు మీ తమ్ముడికి పంపిస్తున్నారా? నెలకు ముప్ఫైరూపాయలు ఇన్సూరెన్సులు కడుతున్నారా. ఇహ తేలవలసింది డెబ్భైఅయిదు రూపాయలు. అదేమో నాకు ఇచ్చినట్లే ఇచ్చి తన్నుకుపోతారాయె," అంది రాజ్యం

"అంటే మనం నెలకు డెబ్బయిఅయిదు రూపాయలు దుబారా చేస్తున్నామన్న మాట" అన్నాను.

"ఆ బహువచనమే వద్దంటా. అదంతా మీరే ఖర్చుపెట్టుకుంటున్నారు నేను ధస్తే కానీ వృధాగా ఖర్చుపెట్టను," అంది రాజ్యం

"పోనీ జరిగిపోయిందేదో జరిగింది. ఆ దుబారాకి నేనే బాధ్యుణ్ణనుకుంటాను ఇహ ఇప్పుడు జరగవలసం గమిటంటే ఇంట్లో వీలయినంత పొదుపు నీవు చేయాలి బయట నేను చూసుకుంటాను. ఏమంటావు?" అన్నాను.

"న్యాయం మాట్లాడితే నేనెప్పుడూ కాదన్ను. ఇందుకేనా మహాశయా ఇంత ఉపోద్ఘాతం. నేనూ చూస్తా ఎంతవరకు నిర్వాకం అవుతుందో" అంది రాజ్యం నన్ను వెక్కిరిస్తున్నట్లు నా 'ఎకానమీ డ్రైవ్' మీద విశ్వాసం లేనట్లుంది. అయినా తెలుసుకుంటుందిలే అని అప్పటికూరుకున్నాను.

ఈ పొదుపు వుద్యమాన్ని నామట్టుకు నేను కఠినంగా, నిర్దయగా అమలుపరుస్తున్నాను. రాజ్యం "నేను కొత్తగా పొదుపుచేయాల్సిందేమీ లేదు సుమా" అన్నట్లు మామూలుగానే సంగరిస్తోంది. నాకు మాత్రం ఈ పరీక్ష చాల కఠినంగానే వుంది. ఎప్పుడైనా ఓచ్చగాడికి ఓ కానీ వేద్దామని చెయ్యి జేబులోకిపోతే మళ్ళీ 'ఇలాటి కానీలన్నీ కూడబెడితే బోలెడు డబ్బవుతుంది. వృధాగా ఎందుకివ్వాలి' అనిపించేది ఎప్పుడైనా దారంట పోతుంటే అలవాటుపడ్డ ప్రాణం మేమో హోటల్లో జొరబడదామనిపించేది నాకు నేనే సర్దిచెప్పుకునేవాణ్ణి 'వెడితే వెళవచ్చు ఒంటికాఫీ తీసుకోబుద్ధిపుట్టదు. ఏదో ఒకటి తినాలనిపిస్తుంది. కానీ మనవైపునవలె ఈ ఉత్తర హిందూస్థానంలో వేడివేడి సరుకు దబ్బిచ్చినా దొరకదు. రసగుల్లా, దాల్ మోఠ్, భజియాలు (పకోడీలు), కోవా మొదలైనవి నిలవ వుంటేనే గాని రుచిరావనటు నిలవ వుంచి మరీ అమ్ముతారు. అయినా బజారు సరుకులు తింటే జబ్బుచేయొచ్చు దాంతో మూలబడాలి దేశంగాని కోశంలో ఎవరు దిక్కు! పోనీ డాక్టర్లవద్దకెళదామా అంటే తగని భయం. వాళ్ళు మనశరీరాల్లో పరిశోధనలు చేస్తారు ఒక రోగముకు తగ్గకపోతే ఇంకో రోగం. దానికీ తగ్గకపోతే మరొకటి. చివరకు తగ్గితే డాక్టరు ఘనత. తగ్గకపోతే మనఖర్మం 'ఇలా' గేవి నా ఆలోచనలు. నా ఆలోచనలు పూర్తయేసరికి హోటళ్లన్నీ దాటిపోయి వూరుకునేవి. నిలవుంటే మాత్రం ఎంత రుచిగా వుంటుంది రసగుల్లా అనిపించేది. దాంతో ఎందుకు పెట్టుకున్నా నా ఈ పొదుపు వుద్యమం అనిపించేది. మళ్ళీ బింకంగా తమాయించుకుని వూరుకునేవాణ్ణి.

రోజులు భారంగా గడుస్తున్నయ్.

రాజ్యం పొదుపు చేస్తోందా లేదా పరిశీలించాలనిబుద్ధిపుట్టింది దొడ్లో లైటవసరంగా వెలుగుతోంది. ఇలాంటి అనవసరపు ఖర్చులు గురించి హెచ్చరించకపోతే ఆడవాళ్ళ కర్థం కాదు.

"రాజ్యం! దొడ్లో లైటింకా వెలుగుతోందే!" అన్నాను.

"బాగుందండీ, దొడ్లో పనుండదూ! వెయ్యటం, తియ్యటం ఎందుకని కాసేపు వేసుంచాను" అంది.

"అనవసరంగా దండుగెందుకు చెప్పు. అవసరమున్నప్పుడు వేసుకోకూడదూ" అన్నాను నచ్చచెప్పాలని.

"మీ చాదస్తం కాకపోతే ఆ వొక్క లైటు అరగంట వెలిగినంత మాత్రాన ఎంత దండగవుతుందండీ?" నన్ను చూడస్తుణ్ణి




రెమీ హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గం॥ల వరకు వినండి.

# ★ పొదుపు ★

చేసింది. ప్రక్కగదిలో చప్పుడేమిటో చెప్మా అని అటు చూశాను.

"అయ్యయ్యో ఇది సంసారం గాదే. మన ఖర్మమా అని ఈ బీహార్‌లో బియ్యం మణుగు ముప్ఫై రెండు రూపాయలే. బుజ్జిగాడలా చిమ్మేస్తుంటే చూస్తూ వూరుకున్నావ్?"

"సాయంత్రం నేనే క్రింద పోయించానండీ బాగు చేయించడానికి. అబ్బబ్బ మీ పొదుపుతో నా ప్రాణం తినేస్తున్నారు. అయినా యింటివిషయంలో మీకు జోక్యం ఎందుకు చెప్పండి?" అంది రాజ్యం కిమ్మనకుండా రాజ్యానికి ఈ వుద్యమంలో శ్రద్ధ లేదని తీర్మానించుకుని వూరుకున్నాను.

జీతంరోజు రానే వచ్చింది. జీతం తీసుకుని తిన్నగా యింటికొచ్చాను. రాజ్యం కాఫీ తీసుకొచ్చి, నా కోటు జేబులో డబ్బు తీసి లెక్క పెడుతోంది.

"నీ చాదస్తం గాని యింతలోనే డబ్బు మాయమైపోతుందనుకుంటావా," అన్నాను విసుగ్గా.

"అబ్బెబ్బె! నాకు డబ్బు లెక్కించడం సరదా అండీ. అంతే గాని." ఆగిపోయింది. తిరిగి లెక్క పెట్టింది.

"ఇదేమిటి, పాతికరూపాయలు తగ్గ వయ్?" అంది రాజ్యం. నేను వినిపించనట్లు బుజ్జిగాణ్ణి వొళ్ళోకి తీసుకున్నాను. మళ్ళీ అడిగింది ఈసారి కోపంగా.

"ఆ. .అదా నీతో చెబుదామనే అనుకున్నాను రాజ్యం. ఇంతలో నువ్వే అడిగేశావు బీహార్‌లో మనమున్న ప్రాంతం కరువు ప్రాంతం క్రింద ప్రకటించారట. మా ఆఫీసులో ఒక సమావేశం జరిపి ఎవరికి తోచింది వారు సహాయం చేయమన్నారు. పదిహేను రూపాయలు చందా వెయ్యక తప్పలేదు," అన్నాను.

"అదేమిటండీ, ఎవరికి తోచింది వాళ్లు వెయ్యమంటే ఏ అర్ధో, రూపాయో వేస్తారు గాని పదిహేను రూపాయలా? ఇది సంసారమేనా," అంది రాజ్యం. నేను మాట్లాడి లాభం లేదని మెదలకుండా వూరుకున్నాను.


"మిగతా పది?" మళ్ళీ అడిగింది. జవాబుకు సిద్ధంగానే వున్నాను.

"ఇక్కడ ఆంధ్ర సమాజ్ వాళ్లు తెలుగు ఎలిమెంటరీస్కూలొకటి పెట్టిస్తారట దాని కోసం చందాలు వసూలు చేస్తున్నారు. పెద్ద వాళ్ళంగదా అని మొదట మనవద్దకొచ్చి పది రూపాయలకన్నా తక్కువిస్తే బావుండదని ఇచ్చేశాను," అన్నాను.

"రామ, రామ ఇంత అన్యాయం నేనెక్కడా చూళ్లేదు. నేనేమో కానీ దగ్గర్నుంచి చూసి ఖర్చు పెడితే, మీరేమో మహారాజులా ధర్మాలు చేస్తారు," అంది రాజ్యం.

నన్ను కాదన్నట్లు వూరుకుని కాఫీ తాగుతున్నాను. నా పరిస్థితి అర్థం చేసుకున్నట్టుంది, కొంచెం సేపాగి "ఇంత మాత్రానికేనా మహాశయా! పొదుపు పొదుపని నా ప్రాణం తీశారు?" అంది నవ్వుతూ.

ఆనవ్వులో నేనూ భాగం పంచుకోక తప్పలేదు. ★




## దక్కన కీర్తి

★

నగరానికి తూర్పువేపున ఓ పెద్ద గోడను ఆగస్టు రోజుల్లోగా పూర్తిగా కట్టించాలని పెకింగ్ ప్లానింగ్ డిపార్టుమెంటు చీఫ్ చిర్-లి-షావకు చైనా ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది. ఆయన ముందు జాగర్తపడి ముప్ఫై రోజుల్లోగానే గోడ పూర్తి చేయించవలసిందని మేనేజరుకు ఆర్డరు వేశాడు. మేనేజరు ఆ గోడ యిరవై అయిదు రోజుల్లోనే కట్టించవలసిందని ఓ కంట్రాక్టరును ఆజ్ఞాపించాడు. ఆ కంట్రాక్టరు కూలీలతో దానిని ఇరవై రోజుల్లో పూర్తి చేయించాడు. అనుకున్న టైముకన్నా రెండొంతులు ముందుగా గోడ తయారవటంతో అధికారులు విస్తుపోయారు. దానిని తనిఖీ చేయటానికి ఓ ఆఫీసరును పంపారు. ఆయన అందమైన చిన్న కారులో హుందాగా వచ్చి కారు గోడ ప్రక్క నిలిపి దిగి కూలీలకు చిర్నవ్వొలికిస్తూ "ఇంతఅందమైన పెద్ద గోడను అనతికాలములో పూర్తి చేసిన కీర్తి మీకే దక్కుతుంది" అని వారిని అభినందించాడు. సరిగ్గా అదే నిముషంలో మూడొంతులు గోడ కారు మీద విరుచుకు పడిపోయింది. ఆయన మామూలుగా మళ్ళీ ఇలా అన్నారు "ఇంత అందమైన కారును అందంగా ధ్వంసం చేసిన కీర్తి కూడా మీకే దక్కుతుంది."

కె. లీలావతి.